బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

కుటుంబీకులకు ఆర్థిక సాయం అందజేస్తున్న రమేశ్

బిజినేపల్లి, డిసెంబర్ 13: మండల పరి ధిలోని ఖానాపూర్ గ్రామానికి చెందిన సాకలి బాలమ్మ గత మంగ ళవారం మృతి చెందింది. విషయం తెలియడంతో బీఆర్ఎస్ నాయకుడు రమేశ్ బాధిత కుటుంబాన్ని పరామర్శిం చారు. రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో ఆంజనేయులు, నాయకులు ఉన్నారు.

'రైతుబంధు'కు దరఖాస్తు చేసుకోవాలి

కొల్లాపూర్, డిసెంబర్ 13: రైతుబంధు యాసంగి 2023 కోసం రైతులు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసా యాధికారి నాగరాజు తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొత్తగా పట్టా దారు పాసు పుస్తకాలు వచ్చి ఇంతకు ముందు రైతుబంధు పడని రైతులకు ఈ అవకా శం వర్తిస్తుందని, పట్టా దారు పాస్‌బుక్ జిరాక్స్, బ్యాంక్ అకౌం ట్, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలు జతపరచాలని సూచించారు.

తాగునీటి పైప్‌లైన్‌కు మరమ్మతులు

మరమ్మతులు చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

కొల్లా పూర్, డిసెంబర్ 13: పట్ట ణంలో 19వ వార్డు తెలుగు వీధిలో తాగునీటి పైప్‌లైన్‌లోకి చెట్ల వేర్లు పోయి తాగునీటి సర ఫరాకు అంతరాయం తలెత్తింది. తమకు తాగునీరు సరఫరా కావడం లేదని పలు వురు కాలనీవాసులు ఆ వార్డు కౌన్సిలర్ శ్రీదేవి గౌతం గౌడ్ దృష్టికి తీసు కొచ్చారు. స్పందిం చిన కౌన్సిలర్ సంబంధిత మున్సిపల్ సిబ్బందికి సూచించారు. ఈ మేరకు బుధవారం వారు పైప్‌లైన్ నుంచి చెట్ల వేర్లను తీసి, మరమ్మతు పనులు చేశారు. ఈ సందర్భంగా ఆ కాలనీవాసులు కౌన్సిలర్ శ్రీదేవి గౌతం గౌడ్‌కు ధన్యవాదాలు తెలిపారు.

దివ్యాంగులకు క్రీడా పోటీలు

నాగర్‌క ర్నూల్, డిసెంబర్ 13: అంతర్జాతీయ దివ్యాం గుల దినోత్సవాన్ని పురస్కరిం చుకొని దివ్యాంగులకు క్రీడాపోటీలు నిర్వహిం చనున్నట్లు జిల్లా స్త్రీ, శిశు సంక్షేమా ధికారి వెంకటలక్ష్మి బుధవారం ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని దివ్యాంగులు, శారీరక, అంధ, బధిర, మానసిక దివ్యాంగులకు రన్నింగ్, షార్ట్ పుట్, చెస్, జావెలిన్ త్రో, క్యారమ్స్ పోటీలు నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. జూనియర్(10-16 సంవత్సరాలు), సీనియర్స్ (17-54 సంవత్సరాలు)విభాగాలలో పాల్గొనేవారు పుట్టిన తేదీ నిర్ధారణ కోసం సదరం, ఆధార్, స్టడీ సర్టిఫికెట్ ఏదేని ఒక ఐడీకార్డుతో ఈనెల 15వ తేదీలోపు సీడీపీవో కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు.

'రైతుబంధు'పై అవగాహన

అచ్చం పేట రూరల్, డిసెంబర్13: కొత్తగా పట్టా దారు పాసు పుస్తకాలు వచ్చిన రైతులు రైతుబంధు పథకానికి దర ఖాస్తు చేసు కోవాలని సిద్దాపూర్-సింగారం ఉమ్మడి గ్రామాల వ్యవ సాయ విస్తిర్ణాధికారి రవితేజ తెలిపారు. బుధవారం సింగారంలోని రచ్చబండ వద్ద ఆయన రైతులకు రైతుబంధు పథకంపై అవగా హన కల్పిం చారు. కార్య క్రమంలో రైతులు పాల్గొన్నారు.

శ్రీశైల మల్లన్న హుండీ లెక్కింపు

శ్రీశైలం, డిసెంబర్ 13: శ్రీశైల భ్రమరాం బా మల్లి ఖార్జున స్వామి అమ్మవార్ల హుండీ ఆదా యాన్ని బుధవారం లెక్కిం చారు. ఆలయ ప్రాంగ ణంలోని అక్కమ హాదేవి అలంకార మండపంలో ఆలయ సిబ్బంది, శివ సేవకులు ఉభయ దేవాల యాలు, పరివార దేవ తల యాల హుండీలు లెక్కించారు. కార్తీకమా సాంతం 28 రోజులుగా భక్తులు చెల్లిం చిన మొక్కులు, కానుకలు, నగదు రూపంలో రూ.6,14,22,180 ఆదాయం వచ్చినట్లు ఈవో పెద్దిరాజు తెలిపారు. 403.5 గ్రాముల బంగారు, 10కేజీల వెండి ఆభరణాలు లభిం చాయని చెప్పారు.

ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయం

● ఎక్సైజ్, పర్యాటక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు

ఎత్తంలో గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

కోడేరు, డిసెంబర్ 13: కాంగ్రెస్ పార్టీపై ఎంతో నమ్మకంతో రాష్ట్ర ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్తుందని రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మండలంలోని ఎత్తం గ్రామంలో నూతనంగా నిర్మాణం పూర్తి చేసుకున్న గ్రామ పంచాయతీ భవనం అంగన్‌వాడీ కేంద్రం భవనం బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని బుధవారం ప్రారంభోత్సవం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పట్ల పూర్తి అవగాహనతో అన్నివర్గాల ప్రజలకు మేలు జరిగే విధంగా ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. ఎత్తం గ్రామాన్ని అన్నివిధా లాఅభివృద్ధి చేస్తానని, పేదలకు ఇండ్ల స్థలాలు పంపిణీ చేస్తామని అన్నారు. అనంతరం కోండ్రా వుపల్లిలో ధాన్యం కొను గోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహేశ్వర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రాంమో హన్‌రావు, సర్పంచు వరలక్ష్మి, ఎంపీటీసీ శ్రీనివా స్‌రావు, మాజీ ఎంపీటీసీ కృష్ణయ్య గౌడ్, నాయకులు వెంకటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ వేణుగోపా ల్‌యాదవ్, ఐసీడీఎస్ సీడీపీవో వెంకటరమణ, సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

ఉమామహేశ్వరంలో నేడు నిత్యాన్నదానం నిలిపివేత

అచ్చం పేట రూరల్, డిసెంబర్ 13: శ్రీశైల ఉత్తర ద్వార క్షేత్రం ఉమా మహేశ్వరాలయంలో ఈనెల 14న ఒక్కరోజు శుభకార్యాలు అధికంగా ఉన్నందు వల్ల నిత్యాన్నదాన కార్యక్రమాన్ని నిలిపివేస్తున్నట్లు ఆలయ చైర్మన్ సుధాకర్ బుధవారం తెలిపారు. గురువారం నుంచి తిరిగి యధావి ధిగా కొన సాగిస్తామని పేర్కొన్నారు.

నేడు జోనల్ స్థాయి క్రీడా పోటీలు

అచ్చం పేట టౌన్, డిసెంబర్ 13: అచ్చంపేటలోని ఎన్‌టీఆర్ మినీ స్టేడియంలో నేటి నుంచి ఈనెల 16వ తేదీ వరకు జోనల్ స్థాయి క్రీడా పోటీలు నిర్వ హిస్తున్నట్లు జిల్లా గిరి జన అభివృద్ధి అధికారి పి.కమ లాకర్‌రెడ్డి ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యార్థులకు జోనల్ స్థాయి ప్లేస్ ఏరియా జోన్-1 క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅ తిథిగా ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, ఎంపీ రాములు, జెడ్పీ చైర్‌పర్సన్ శాంతికుమారి హాజర వుతారని తెలిపారు.

నర్సరీల్లో మొక్కలు సిద్ధం చేయాలి

చార కొండ, డిసెంబర్ 13: గ్రామాల్లో మొక్కలు నాటేందుకు నర్సరీల్లో మొక్కలు సిద్ధం చేయాలని ఎంపీడీవో జయసుధ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపా ధ్యామీ సిబ్బందితో సమావేశం నిర్వ హిం చారు. ఉపా ధ్యామీ పథకంలో పనులపై కూలీలకు అవగా హన కల్పించి, కూలీలు పనులకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. విధులపై నిర్లక్ష్యం వహిం చొద్దని హెచ్చరిం చారు. కార్యక్రమంలో ఎంపీవో వెంకటేశ్, ఏపీవో లక్ష్మయ్య, ఈసీ రవినాయక్, కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ సత్కారానికి క్రైస్తవులు దరఖాస్తు చేసుకోవాలి

నాగర్‌క ర్నూల్, డిసెంబర్ 13: క్రిస్మస్ వేడుకల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే గౌరవ సత్కారం పొందేందుకు అర్హులైన క్రైస్తవ అభ్యర్థులు దర ఖాస్తు చేసు కోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖాధికారి రాజేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. సామాజిక సేవారంగం, విశిష్ట వైఖ వైద్య సేవలు, విద్యాబోధన, సాహిత్యం, కళలు, క్రీడారంగాల్లో ఐదేండ్లు పైబడి విశేష సేవలు అందించిన క్రైస్త వులు, విద్య, సామాజిక సేవా రంగాల్లో 30ఏండ్లు సేవచేస్తూ ఉన్న క్రైస్తవ సంస్థలు అర్హులని తెలిపారు. ఈనెల 15వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా దరఖాస్తులను నూతన కలెక్టరేట్ సముదాయంలోని ఎస్-25 నెంబర్‌గల జిల్లా మైనార్టీ కార్యాలయంలో అందజేయాలని, దరఖాస్తు ఫారాలను www.tscmfc.in లో పొందవచ్చని పేర్కొన్నారు.

గ్రామీణ డాక్ సేవక్‌ల సమస్యలు పరిష్కరించాలి

కల్వకుర్తి రూరల్, డిసెంబర్13: గ్రామీణ డాక్ సేవకుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరిం చాలని ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్, నేషనల్ యూనియన్ ఆఫ్ డాక్ సేవక్స్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలోని పోస్టాఫీస్ ఎదుట సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిరవధిక సమ్మె నిర్వహించారు. తమ న్యాయసమ్మత వైఖ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డాక్ సేవకులు నిరంజన్, కృష్ణ, సత్యపాల్, అరవింద్, సత్యం, అమ్రీన్, జ్యోతి, రాజు, సర్దార్, గౌస్ పాల్గొన్నారు.

పొగతో ఉక్కిరిబిక్కిరి

తాత్కాలిక డంపు యార్డులో చెత్తనుంచి వస్తున్న పొగ

కల్వ కుర్తి, డిసెంబర్ 13: కల్వ కుర్తి మున్సి పా లిటీలోని తిలక్ న గర్, హరిహర టౌన్ షిప్, కల్యా ణ్ నగర్‌లో కాలనీ వాసులు పొగతో ఉక్కి బిక్కిరి అవుతున్నారు. పది రోజు లుగా పైగా దట్ట మైన పొగలు డంప్‌యార్డు చెత్త నుంచి వస్తుం డటంతో ఆయా కాలనీ లవాసులు శ్వాస పీల్చుకో లేక తల్ల డిల్లుతు న్నారు. చెత్త, ప్లాస్టిక్ కాలిన వాసనతో తీవ్ర అవస్థ లకు గుర వుతు న్నారు. భరిం చలేక ఆయా కాల నీ వాసులు మున్సిపల్ అధి కారులకు ఫోన్లు చేస్తు న్నారు. పది రోజుల క్రితం తాత్కా లిక చెత్త డంప్‌యార్డు నుంచి పెద్ద ఎత్తున మంటలు రావ డంతో ఫైర్ స్టేషన్ సిబ్బంది మంట లను ఆర్పేశారు. పొగ మాత్రం దారుణంగా వస్తోం డటంతో కాలనీ వా సులు ఆవే దన వ్యక్తం చేస్తు న్నారు. కల్వ కుర్తి పట్టణ సమీ పంలోని కుర్మిద్ద రోడ్డులో డంపు యార్డు, ఈ మధ్యనే నిర్మించిన సెగ్రిగేషన్ షెడ్లను ఎందుకు వినియో గంలోకి తీసు కురాకపోవడం లేదని పట్టణవాసులు ప్రశ్ని స్తున్నారు. త్వరగా వాటిని విని యోగంలోకి తీసు కువచ్చి పొగ నుంచి విము క్తులను చేయా లని పట్టణప్రజలు కోరు తున్నారు.

దొంగల బీభత్సం

● తిమ్మినోనిపల్లిలోని ఏడు ఇండ్లలో చోరీ

వెల్దండ, డిసెంబర్ 13: మండలంలో వరుస చోరీలతో దొంగలు బీభత్సం సృష్టిస్తున్నారు. ఒకే గ్రామంలో ఏకంగా ఏడు ఇండ్లల్లో చోరీకి పాల్పడిన ఘటన మండలంలోని తిమ్మినోనిపల్లిలో చోటుచేసుకుంది. మంగళవారం అర్ధరాత్రి దుండగులు ఇండ్లల్లో చోరీకి పాల్పడ్డారు. గ్రామంలోని సొంటి కృష్ణయ్య గౌడ్ ఇంట్లో చొరబడి 15 గ్రాముల బంగారం, 30 తులాల వెండి, సొంటి బాలయ్య ఇంట్లో రూ.1500 నగదు, కొట్టం లక్ష్మమ్మ ఇంట్లో రూ.5వేల నగదు, బండ్ల నర్సింహ ఇంట్లో 500గ్రాముల కారంపొడి ఎత్తుకెళ్లగా, రౌతు నారాయణగౌడ్, తోడేటి తిర్పతిరెడ్డి ఇంట్లో దుస్తులు, సామగ్రిని చిందరవందరగా వేసినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ విషయం తెలియడంతో పోలీసు ప్రత్యేక తనిఖీ బృందాలు గాలింపు చర్యలు చేప ట్టాయి.

ప్రభుత్వ దవాఖానలోనే కాన్పులు జరగాలి

● జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి సుధాకర్‌లాల్

డాక్టర్లు, వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న సుధాకర్‌లాల్

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 13: ప్రతి కాన్పు ప్రభుత్వ దవాఖానలోనే జరిగేలా చర్యలు తీసు కోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సుధాకర్‌లాల్ సూచించారు. బుధవారం కలెక్టరేట్ ప్రాంగణంలోని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖా ధికారి కార్యాలయంలో డిప్యూటీ డీఎం హెచ్‌వో, ప్రోగ్రామ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వ హిం చారు. జిల్లాలో వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అన్ని కార్య క్రమాలను విజయవంతం చేయాలన్నారు. గర్భిణుల ఆరోగ్య విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసు కోవాలని, హైరిస్క్ గర్భిణులను తప్పనిసరిగా ప్రాంతీయ దవాఖానలకు పంపాలని, కాన్పు తేదీకి పది రోజులు ముందుగానే దవా ఖానలో అడ్మిట్ చేయాలని చెప్పారు. ప్రభుత్వ దవా ఖానల్లోనే వంద శాతం కాన్పులు అయ్యేలా ప్రణాళికా ప్రకారం ముందుకెళ్లాలని సూచించారు. ప్రైవేట్ ఆస్పత్రిలో కాన్పు జరిగితే, ఆ ప్రాంత సంబం ధిత సిబ్బందిపై చర్యలు తీసు కూటామని హెచ్చరించారు. కార్య క్రమంలో జిల్లా అధికారులు ఉన్నారు.

కస్తుర్బా పాఠశాలకు ఫ్యాన్లు అందజేత

ఫ్యాన్లు అందజేస్తున్న జెడ్పీటీసీ కేవీఎన్ రెడ్డి

వంగూరు, డిసెంబర్ 13: మండల కేంద్రంలోని కస్తుర్బా పాఠశాల విద్యార్థుల కోరిక మేరకు రూ.30వేలు వెచ్చించి, పది ఫ్యాన్లు బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అందజేసినట్లు జెడ్పీటీసీ కేవీఎన్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రమేశ్‌గౌడ్, నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, పాండురంగారెడ్డి, శంకర్, జనార్దన్, వేమా డ్డి, చందుయాదవ్, గపూర్ పాల్గొన్నారు.

రేషన్ అందించకపోతే కఠిన చర్యలు

ఆమనగల్లు, డిసెంబర్ 13: ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ సరుకులు సకాలంలో అందించక పోతే కఠిన చర్యలు తీసుకుంటామని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తాసీల్దార్ రఘునందన్ హెచ్చరిం చారు. పట్టణంలోని పౌరసరఫరాల సంస్థ గిడ్డంగిని బుధవారం తనిఖీ చేసి, మాట్లా డారు. రేషన్ డీలర్లు కొందరు గిడ్డంగిపై ఫిర్యాదుచే శారని తెలిపారు. గిడ్డం గిలో ఎలక్ట్రానిక్ తూకం యంత్రాన్ని ఉపయో గించకుండా నేరుగా ఎందుకు పంపుతున్నారని గిడ్డంగి బాధ్యులను ఆయన ప్రశ్నిం చారు. 13 రోజులు గడుస్తున్నా ఇంకా కొన్ని దుకాణాలకు బియ్యం చేరక పోవడానికి కారణం ఏమిటని ప్రశ్నించారు. గిడ్డంగి దగ్గరకు వచ్చిన రేషన్ డీలర్లతో మాట్లాడుతూ చౌక ధర దుకా ణాల్లో అవకతవకలకు పాల్పడితే డీలర్ షిప్ రద్దుకు సిఫారసు చేస్తామని హెచ్చరించారు.

విద్యార్థుల ఆర్థిక సాయం

అమ్రా బాద్, డిసెంబర్ 13: మండల కేంద్రంలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థి హరీశ్ తండ్రి లెంకల శ్రీను అకాల మరణం చెందడంతో వారి కుటుంబానికి బుధవారం పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు రూ.6వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వారిని అభినందించారు.

టిప్పర్ ఢీకొని యువకుడు మృతి

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 13: టిప్పర్ ఢీకొట్టి ఓ యువకుడు మృతి చెందిన ఘటన నాగర్‌క ర్నూల్ మండలం గుడిపల్లిలో బుధవారం చోటుచేసుకున్నది. గ్రామానికి చెందిన యువకుడు గువ్వల రమేశ్(19) గ్రామ సమీపంలోని కేఎల్ఐ కాల్వ వద్ద కూర్చొని ఉండగా, రేవల్లి నుంచి నాగర్‌క ర్నూల్ వైపు వస్తున్న గొల్లపల్లికి చెందిన టిప్పర్ ఢీకొ ట్టింది. దీంతో యువకుడి వీపుభాగంలో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే నాగర్‌క ర్నూల్‌కు, అక్కడి నుంచి హైదరా బాద్‌కు తరలిస్తుండగా మార్గమ ధ్యలో మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈసం ఘటనపై కేసు నమోదు చేసు కొని దర్యాప్తు జరు పుతున్నట్లు ఎస్సై మహేందర్ తెలిపారు.